

# జంక్షన్‌లో బడ్డీకొట్టు

కొండముది శ్రీరామచంద్రమూర్తి

పెదవాల్తేర్–చినవాల్తేర్ జంక్షన్‌లో రాత్రి మూడింటికే తెల్లవారుతుంది. మూడు దాటిన అయిదు నిముషాలకు మొదటి బస్సొస్తుంది. బస్సు వచ్చీ రాకుండానే వరుసాగ్గా నిలబడ్డ రెవిక లేని అప్పలమ్మా, సోములమ్మా, సీతాలూ, నర్సింలూ చేపల గంపలు చంకనెట్టుకుని, మండుతున్న చుట్టముక్కల్ని నోట్లో పెట్టుకుని, కాళ్ళ కడియాలు ఘల్లుఘల్లు మనిపించుకుంటూ, "వొచ్చినావా డ్రైవర్ బాబూ, ఇ యాల బస్సు నాదేనో, ఏం సెయ్యాల? భగమంతుడా అనుకొంటూ సినం గుంజేసినాదనుకో!" అంటూ బస్సులోకెక్కేస్తారు.

బస్సు ఆగింతర్వాత డ్రైవర్ హారను మోగిస్తాడు, హారన్ మోగీ మోగకుండానే రోడ్డుపక్కనున్న టీ కొట్టు తలుపు తెరుచుకుంటుంది. తలుపు పూర్తిగా తెర్చుకోకుండానే లోపల్నుంచే సింహాచలం రెండు పెద్దగ్లాసుల్తో వేడివేడి

టీ పట్టుకొస్తాడు. ఆ వేడి టీని డ్రైవరూ కండక్టరూ అర్చుకుని అర్చుకుని, అప్ప లమ్మమీదా, సోములమ్మమీదా జోకు లేసుకుంటూ, ఆ జోకులకు విరగబడి నవ్వుకుంటూ నింపాదిగా తాగుతారు.

ఆ తర్వాత కండక్టర్ రైటీ అంటాడు పెద్దగా. సిటీబస్సు కుంయోమంటూ మూలిగి, నకిలించి, ఇకిలించి ముందుకు దూకి పరుగెత్తిపోతుంది.

ఒకొక్కరోజు సింహాచలం వాళ్ళమీద విసుక్కుంటాడు. "పొద్దున్నే టీ కొట్టేసి పిల్లల్లేదంటూ పోతారేంద్రా? ...మి బాబు సొమ్మేమన్నా ఈడ దాచబెట్టి నారనుకుంటున్నారేటి? కట్టిపోంద హెః!"

ఆ మాటలకు ఆడంగులు పగలబడి నవ్వుతారు. కండక్టరు 'రేపు' అన్నట్టుగా సంజ్ఞచేస్తాడు. డ్రైవర్ నిర్లక్ష్యంగా చుట్టపొగ వదుల్తాడు.

ఆ బస్సు వెళ్ళీవెళ్ళకుండానే పాల వాను వస్తుంది.

అది వెళ్ళిపోకుండానే లారీలొస్తాయి.

పడమటివైపు కొండల మీదినుంచి అల్లరిగా గాలి వస్తుంది.

తూర్పువైపు సముద్రం మీదినుండి మబ్బుల చేతుల్తో కళ్ళు నులుముకుంటూ సూర్యుడు వస్తాడు.

సింహాచలానికి అప్పట్నుంచీ ఒహటే పని. కాలు చెయ్యి ఒకచోట పెట్టుకో లేనంత పని. చెమటలు తుడుచుకోడానికి కూడా తీరుబడి లేనంతటి పనిపెత్తనికి. అకనే టీ కలపాలి. క్యాష్‌కౌంటరు చూసుకోవాలి. పొయ్యిమీద ఇడ్లీవాయి వెయ్యాలి. ప్లేట్లలో ఇడ్లీ పెట్టి సర్వ్ చెయ్యాలి. ప్లేట్లు తియ్యడానికీ, కడగ డానికి వో కుర్రవాడున్నాడు. ఆ కుర్రాడు పొద్దెక్కిన తర్వాత గాని దొరబాబులా రాడు.

రోజూ లాగానే ఆరోజు కూడా మూడుగంటల అయిదు నిముషాలకు వస్తు బస్సు వచ్చేసింది. చేపలబుట్టల్ని పట్టుకొని వాటితాలూకు మనుషులు బిలబిల్లాడుతూ లోపలకెక్కేశారు. బస్సు స్టాండింగు లోకి వచ్చిన తర్వాత రెండుసార్లు హారను మోగించి, బద్ధకొట్టు తలుపు తెర్చుకుంది. సింహాచలం టీ పట్టుకుని బయటికి ఇంకా రాలేదు.

ఇంతలో ఇరవైరెండేళ్ళ వో పడుచు పిల్ల కప్పుల్లో కాఫీ తీసుకొచ్చి "బాబూ కాఫీ సార్-తీసుకోండి" అన్నది వయా రంగా ఆ పిల్ల తల్లో సంపెంగలు నొత్తుగా వున్నాయి. ముక్కుకు ముక్కెర వుంది. చెవుల లోలాకులు నియోన్‌లైటు వెలుగులో తళుక్తళుక్ మంటున్నాయి. మొహానికి రాసుకున్న పౌడరు తెల్లగా వుంది. ఆవిడ దగ్గరకు రాగానే గాలి తియ్యబడుతోంది.

"ఎవరు ను వ్వు-సి మ్మా చె ల ం తాలూకా?" అన్నాడు కళ్ళల్లో అమాయత్తో.

"కాదు బాబూ, నా అదది!" బస్సు నీడలోనుండి, రోడ్డువారనుండి, కిరోసిన్

స్టౌ పక్కనుండి అప్పలకొండ పలికాడు.

"నువ్వెవరు?"

"గోదారపతల్నుండొచ్చాను బాబూ! పొట్ట చేతబట్టుకుని ఇంత దూరం ఎగిరొచ్చాం!"

కండక్టరూ డ్రైవరూ అప్పలకొండ మొహంవేపు చూశారు. ఆ మొహం నల్లగా నిగనిగలాడ్తోంది. అతని చేతుల వైపు చూశారు. కండలుదేరి తాయెత్తుకు లొంగకుండా బలిష్టంగా వున్నాయి.

"చిల్లర్లేదు." కాఫీకప్పు వేపు చూస్తూ కండక్టరన్నాడు.

"పర్లేదు. రేపియొచ్చు – తీసుకోండి సార్!" ఆ పిల్లగొంతు తీగలుసాగింది. వాళ్ళు కాఫీకప్పు లందుకున్నారు. ఊదుకుంటూ, బ్రూరుచిని చప్పరిస్తూ తాగారు.

"రైట్" కండక్టరు అరుపుకు బస్సు ముందుకు దూకింది. కండక్టరు బస్సు వెనక అద్దాలనుండి కాఫీకప్పు లందుకుని అప్పలకొండ దగ్గరకు నడచివెళ్తున్న ఆ ఆడపిల్ల వైపు చూశాడు. వెనకవైపు నుంచి, ఆ పిల్లజడ మోకాళ్ళ కింది వరకూ జీరాడుతూ వయసొచ్చిన నాగుపాము నల్లనిరోకలా నిగనిగలాడుతోంది. ఆమె కాళ్ళకున్న వెండిపట్టాలు మసగ్గా మెరుస్తున్నాయ్.

"మల్లీ! ఆ కప్పు లాడబెట్టి, ఇట్రాయే. కూతంత సాయం కొట్టు!"

మల్లి అతనికి దగ్గరగా వచ్చింది.

"నా పేతులు నొప్పడతాయ్! సంపూ గట్రా నువ్వే కొట్టు. కాఫీ అదీ కలుపుతుంటా, పాసింజర్లకిత్తుంటా. అంతే."

సింహాచలం బయటికి టీ గ్లాసుల్తో వచ్చే సరికి వెళ్ళిపోతున్న బస్సు కనిపించింది. కిర్సనాయిలు స్టౌమీద కెటిల్ పెట్టి, పంపు కొడుతున్న అప్పలకొండ కనిపించాడు. అప్పలకొండ పక్కనే నిలబడి మూతి మూడు వంకర్లు తిప్పుతూ మాట్లాడుతున్న మల్లి కనిపించింది. ఆమె మాట్లాడుతున్న మాటలు అలా అలా గాలిలో తేలివస్తూ అతన్ని తాకుతున్నాయి.

"ఎక్కడి రాజోలు, ఎక్కడి ఇశాపట్నం? మల్లెపూల తెప్పమీద వూరేగిత్తానన్నావ్.... గులాబీరేకులమీద నడిపిత్తానన్నావ్... సివరకిట్టా డైవర్లకూ, కండకటర్లకూ కాఫీలూ టిఫిన్లూ సప్లైచేసి.... ఇందుకోసమే నేటి అయ్యనూ, అమ్మనూ కాదనుకుని నీ వెంటబడొచ్చింది? మా మంచి మగోడివే!"

అప్పలకొండ ఆ మాటలు విని బాధగా ఆమెవేపు చూశాడు.

"నిజమేనే మల్లీ– అట్టాగే అన్నాను. కానీ నానేం సేసేది సెప్పు?.... పొలం దున్నుకు బతుకుదామంటే వొర్నాల్లేకపోయె. పనెద్దామంటే పన్లేకపోయె! ఎట్టాగో అట్టా ముందు మనం బతకాలి కద మల్లీ– బతికిం తర్వాతకదా పేమలూ, పాటలూ!! ఒక్క రెణ్ణెల్లోపిక పట్టే– ఈ జంక్షన్లో బడ్డీకొట్టు లేపేత్తాను.

ఆ కొట్లో మహారాణ్లా నిన్ను కూకో బెట్టేత్తాను.... కోరిన కోకలు కట్టిత్తాను, కోరిన నగ లెట్టిత్తాను. ఈ అప్పల కొండంటే ఏటో అప్పుడు తెలుత్తుంది నీకు!"

ఆ మాటలు విన్న సింహాచలం కళ్ళు చికిలించాడు. పై పళ్ళతో కింది పెదిమను నొక్కుతున్నాడు. 'ఉహూ' అంటూ మూలిగాడు. చేతిలో వున్న టీగ్లాసు ఆవిరి లాగా ఆ మాటా వెచ్చగా తగిలింది.

"ఇదట్రా నీ పన్నాగం! -దొంగ నాయాలా!" అనుకున్నాడు. "నా నోటి కాడ కూడే కొట్టేద్దామనుకున్నావేటి!" అనుకున్నాడు మళ్ళీ లోలోపల. "ఈ జెంక్షను నాదిరా. నాను బిట్టకట్టిన కాడ్నుంచి ఇక్కడ్నే తొంగున్నా, ఇక్కడ్నే కోడలమ్మినా, ఇక్కడ్నే ఒరెక్టేసినా, నాకు కాంపిటీషనొచ్చినావేటి, నా సలక నెంబెట్టుతా!"

సింహాచలం సంతోషంగా మీసాలు దువ్వుకున్నాడు ఒక చేత్తో. ఇంకో చేత్తో టీ గ్లాసుచ్చుకుని అప్పలకొండ దగ్గరకు వచ్చాడు.

"ఏం తమ్ముడూ, టీ తాగుతావేటి!" అన్నాడు ఎంతో ఆప్యాయంగా.

"అదేంటయ్యా, నాను బిజినెస్ ఎట్టానుగా, నీ టీ ఎందుకూ!" అన్నాడు అప్పలకొండ.

"నీ బిజినెస్ కిది ఓపెనింగ్ కదు తమ్ముడూ!- మనం మనం ఒకటి గదా! నా టీ తాగు,- కమ్మగా వాపారం వేసుకో, వొచ్చేయేటికో బిడ్డను కని...."



మల్లి మొహం ఆ మాట విని సిగ్గు సిగ్గుగా వెలిగింది. సన్నగా నవ్వి అప్పల కొండ వెనక్కు తప్పుకుంది. అప్పల కొండ టీగ్లాసందుకున్నాడు.

"ఇదిగో ఈ రెండో టీ నీ అద దానికి."

"తీసుకోయే మల్లీ!"

మల్లి టీ గ్లాసు తీసుకుంది. కొద్దిగా తాగి, "బాగుంది" అన్నది మెచ్చుకోలుగా. సింహాచలం జవాబుగా నవ్వాడు. "నా

పేరు సిమ్మాచెలం. అదిగో ఆ బడ్డీ కొట్టే మన యాపారం. ఈ జంక్షన్ మనదే. ఏం కావల్సినా సిగ్గుపడకుండా అడగండి! అందరూ బాగుపడాల్సిందే, పైకి రావాల్సిందె, అదే మన పిలాసఫీ!"

"ఎంత మంచోడివన్నా!" అప్పలకొండ సంబరపడ్డాడు.

"మనం మనం మడుసులం గందా, మడుసుల నీతి! అంతే. వొత్తా, నాకూ బిజినెస్ టైమైంది."

సింహాచలం వెళ్తూ వెళ్తూ మల్లి వేపు ఫ్రెండ్లీగా చూశాడు మరోసారి.

"ఈ గళాసులెందూ కడిగివే. అట్టా సూత్తూ నిలబడ్డావేటి గడకరనాగ!" అప్పలకొండ విసుక్కున్నాడు.

"వొద్దులే తమ్ముడూ, ఆట్టాప్పి సలిగాలికి సన్నీళ్ళలో పేకులెడితే కొంగర్లోతాయ్! మల్లి కిట్టాంటి పన్లు సెప్పవనుకుంటా! కాష్ కలక్షనుకు నా కొట్టు. కనకమాలచ్మి మీ ఇంటికి నడిచొత్తుంది!"

అతను ఆ మాటలంటున్నప్పుడు ఏ దేవతలు విని తథాస్తు అన్నారో కానీ అట్లాగే జరిగింది. ఒకటి రెండు రోజుల్లో జనం అప్పలకొండ టీ కాఫీకి అలవాటు పడ్డారు. ఖరీదు తక్కువ, రుచి ఎక్కువ.

మొదటి నెల దాటకుండానే అక్కడ ఓ చిన్న పాక వేశాడు అప్పలకొండ. రెండు బల్లలుచేయించి పడేశాడు. గాజులు గలగల్లాడిస్తూ, కాళ్ళ పట్టాలున్న చిరు గజ్జెలు ఘల్లుఘల్లున మోగుతుండగా, మల్లి ప్యాసింజర్లకు కాఫీ కప్పు లందించేది. డబ్బులు వసూలుచేసేది. అప్పలకొండ కాఫీ కలిపేవాడు. మెల్లిగా, కాఫీతోపాటు ఇతర అయిటమ్స్ కూడా ఆ పాకలో ప్రత్యక్షమయ్యాయి. ఇడ్లీలు ఉప్మా పొద్దుటి పూట ఊతప్ప, వడ సాయంకాలం పూట. అల్లం కారం వెనగపప్పు పచ్చడి లోకి వచ్చింది. వెనగపప్పు పచ్చడి కొబ్బరిచెట్నీ అయింది. కొబ్బరిచెట్నీకి బొంబాయి చెట్నీ తోడైంది.

ప్యాసింజర్లకున్న రెండు బెంచీలు సరిపోవడంలేదు. రెండు బెంచీలు నాలుగు అయినాయ్. అయినా కొందరికి నిలబడి తినే అవస్థ తప్పడంలేదు. అప్పలకొండ పాకముందు ఉదయం ఎండలో ఆకుపచ్చా, పసుపుపచ్చా కలిసిన గిల్టు అక్షరాల్లో ధగధగ మెరిసిపోతున్న "మల్లీ టీ స్టాల్" బోర్డువైపు చూస్తూ అన్నాడు సింహాచలం దగ్గరున్న [illegible], ప్యాసింజర్ల రద్దీలేక ఖాళీగా వున్న టేబులుముందు చతికిలబడి.

"ఏందయ్యో. మన ప్యాసింజర్లంతా ఆడకే పోతున్నారేటి?"

"ఆడగాలి కదరా!" సింహాచలం 'నా కింతా తెలుసులేరా' అన్నట్టుగా నవ్వాడు.

"నువ్వు పెళ్ళిచేసుకోరాదుటే,

వాటూ కొడొస్తది, ఈడహా పాసింజర్లొ తారు."

"ఆడది కావాలంటే పెళ్ళే చేసుకోవాల్రా గుంటెదవా. పోపో. బల్లలుతుడువు." వాణ్ణి అక్కణ్ణుండి తరిమేశాడు. ఎదుటి పాకవేపు చూశాడు. మల్లి అతని కళ్ళకు విద్యుత్ తీగలా కనిపిస్తోంది. ఆ మెరుపు తీగ పక్కన తుమ్మమొద్దులా వున్నాడు అప్పలకొండ. కసిగా పిడికిళ్ళు బిగించాడు.

ఆ రాత్రి పాక తలుపు మూసేసే ముందు సింహాచలం "మల్లి టీ స్టాల్" లోకి వెళ్ళాడు. అతను వెళ్ళేసరికి ఆ రోజు వచ్చిన క్యాష్ కలక్షన్ల లెక్క చూస్తోంది మల్లి.

"ఎంతొచ్చిందేటి?"

ఆమె ఒళ్ళో చాలా నోట్లున్నాయి. చిల్లర-రూపాయిలూ, అర్ధలూ, పావలాలూ, పదిపైసలూ. వేరువేరు దొంతర్లుగా వుంది.

మల్లి సమాధానం చెప్పలేదు.

"ఏం తమ్ముడూ. వేపారం బావున్నవృద్దేవాలుగు రాళ్ళెనకేసుకోవాల."

"అట్టాసెప్పండి!" మల్లి కసిగానవ్వింది "ఎంత సెప్పినా ఇనుకోదే ఈ పడిసి!!"

"ఏటి అసలు ఇసయం?" సింహాచలం ముందుకువంగి ఆసక్తిగా అడిగాడు

"వొచ్చిన దబ్బంతా వొకచోట్నే కదుప్పెట్టేత్తా నంటున్నాడు. మెళ్ళో మాట్టానికి నల్లపూసల గొలుసైనా నేదు. సేయించమంటే సేయించడు. వొక్కొ పిసినారం జిల్లైపోవాది!"

"ఏంది తమ్ముడూ నల్లపూసలతాడు సేయించడానికి నీకు కట్టమేటి?" సింహాచలం అప్పలకొండను అనునయంగా అడిగాడు.

"దబ్బు మిగల్దం లేదన్నా! కొంత దబ్బులు మిగిల్తే, అవెట్టి ఈ పాకవున్న జాగాను కొనేద్దామనుకుంటుండాను. ఆ తర్వాత ఆ జాగాలో బాంగ్లా పెంకుల్తో వో ఇల్లేసేత్తే, ఆ ఇంటికి దీపం మల్లే తుంది. కాదూ?"

సింహాచలం కళ్ళల్లోకి ఎర్రజీర వచ్చి, బయటపడకుండా అణిగిపోయింది.

"ఎంత కావాల సెప్పు? నాను దబ్బిత్తాను. వొద్దీ అక్కర్లేదు మనం, మనం ఒకటి, మన మద్దెన వొద్దీలేటి? ఆ దబ్బెట్టి మల్లికి తాడు సేయించు. నెమ్మదిమీద నాకా దబ్బులు తిరిగిచ్చేద్దువు గాన్లే!"

మల్లికళ్ళు ఆశగా మిలమిలలాడాయి. 'వొప్పేసుకో' అన్నట్టు అప్పలకొండ వేపు చూసింది అప్పలకొండ 'వూహూ' అన్నట్టు అడ్డంగా తలూపాడు.

"నాను అప్పు సెయ్యను. మా తాత తండ్రులు అప్పులుసేసే కామందులు కాత్తా కూలిమడుసులైనారు నాను మళ్ళీ కామందును కావాల. అప్పుసేత్తే కూలి మడిసిగానే వుండిపోతాను!"

మల్లి కళ్ళు నిరాశతో కిందికి వాలి

పోయాయి. అప్పలకొండమీద ఎనలేని కోపం వచ్చింది. పల్లెపూలం తెప్పమీద వూరేగిస్తానన్నాడు. గులాబీ రేకులమీద నడిపిస్తానన్నాడు. కోరిన కోకలు కట్టిస్తానన్నాడు. కోరిన నగలు అలంకరిస్తానన్నాడు, అదేంలేదు. వాడో ఆబద్ధాల కోరు. వాడికి తన అందం కావాలి. తను కష్టపడి చెమటలు కక్కుకుంటూ పనిచెయ్యడం కావాలి తను బూరుగు దూది చెట్టులా వుండకూడదు. ఎండిపోయిన గోదావరి తల్లిలా, బీదగా కనిపించినా వాడికేం పర్వాలేదు

ఈ విధమైన ఆలోచనలలో నేగిపోతున్న మల్లిని వో వారంరోజులు పోయిన తర్వాత సింహాచలం తన బడ్డీకొట్టుకు ఆహ్వానించాడు. కొట్లో వున్న వస్తువులూ, సామగ్రినీ చూపించాడు

"వో రెండు వేలిత్తాను ఓ కాసు బంగారం పెట్టి నల్లపూసలతాడు చేయించు కోరాదూ" అన్నాడు, ఆమెకు వేడివేడి టీ ఇచ్చి, అది ఆమె తాగుతుండగా

"ఓ యమ్మలాలో రెండేలే!" వేడి టీ ఆమె జాకెట్టమీద పడ్డది, చెయ్యి జారి. గభాలున సింహాచలం తనచెయ్యిని టీ పడ్డ ఆమె జాకెట్టుమీద వేశాడు

"రెండేలే కాదు, ఈ కొట్టంతా నీకిచ్చేత్తా, నువ్ నా కాడ కొచ్చేత్తే!"

మల్లి మనసులో వో మెరుపు మెరిసింది. గుండెలో వో తుపాను వీచింది. క్షణకాలంలో ఆ మెరుపు మాయమైంది. తుపాను తగ్గింది. సింహాచలం వొణుకుతున్న చెయ్యిని తీసివెయ్యబోయి, తీసివెయ్యకుండా ఆ చేతిమీద తన చేతిని వేసి అదిమిపెట్టింది "నిజంగానా!" అన్నది తమకంతో.

"నీమీద వొట్టు!" అన్నాడు సింహాచలం ఆమెను దగ్గరకు తీసుకుంటూ.

ఎంతసేపైనా మల్లి రాకపోయేసరికి, ఆమెకోసం అప్పలకొండే సింహాచలం బడ్డీకొట్టు దగ్గరకు వచ్చాడు. "రావేటే-ఎంతసేపు కూకుంటావ్ ఇక్కడ. నాయ మీద పాలు కారిగిపోతున్నాయ్, గుర్తు నేదేటి?"

మల్లి అప్పలకొండవేపు చూడకుండా మరోవైపు తల తిప్పింది. సింహాచలం మెల్లగా అప్పలకొండ దగ్గిర కొచ్చాడు. "మల్లిని నాను మనువాడతుండా. నీకూ దానికీ ఈ చనంనుంచి ఏం సంబంధం నేదు. వెళ్లెల్లు" అన్నాడు.

"మల్లీ!" అప్పలకొండ ఎలుగెత్తి పిలిచాడు, కాదు పిలిచాననుకున్నాడు. కానీ ఆ పిలుపు అతని గుండెల్లో తప్ప మరెక్కడా ప్రతిధ్వనించలేదు. అతను మోకాళ్ళమీద కుప్పకూలిపోయాడు. "రావా మల్లీ, రావా!" అన్నాడు దయనీయంగా, బతిమాలుతున్నట్టుగా.

"నాను!" మల్లి లేచి లోపలకు వెళ్ళిపోయింది.

"నాకేం అన్యాయం చేసావే నీకు! ఏం కాదన్నాను!.... ఏం లేదన్నాను!...."

కులమోళ్ళు కాదన్నారు, అయినా నీ కోసం ఆళ్లను కాదనుకుని పారిపోయి వొచ్చాననుకాదటే. కాఫీ అమ్మేది నీకోసం, పాకేసింది నీకోసం, జాగా కొ ది నీ కోసం, ఇల్లు కట్టేది నీకోసం, ... బతికేది నీకోసం!" అ ... ది కన్నీరు ధారగా కిందికి ...రిపోతున్నా .

ఉన్నట్టుంచి ఆ ధార ఆగిపోయి... అ కళ్ళు చింతనిప్పలైనాయి ... పిడికిళ్ళు బిగుసుకున్నాయ్. పెద్దపులిలా సింహాచలం మీదకు విరుచుకుపడ్డాడు. సింహాచలాన్ని కోడిపెటను పట్టినట్టు పట్టాడు అప్పలకొండ బి... మైపి చేతుల్లో సింహాచలం గిలగిలలాడి...తున్నాడు. "వొద్దు, వొద్దు, నన్ను ... నన్నొగ్గేయ్. కావలిత్తే మల్లి ... మను వాడు!" అంటూ కీచుగా ...స్తూ, ...మన్నాడు ... మల్లి ...భయం... పిల్లిలా ఓ మూల నక్కి... మె గుండెలు గుబగుబలా ... జా ళ్ళా చే తు లూ వణి...తు ... మొహ ...ం ... టిపోయింది

అప్పలకొంద గిలగిల ... సింహాచ... చూశా..., ...తున్న మల్లిని చూశాడు. "ధూత్, ఎంగిలి ...డు, ఎంగిలి ...సులు!" అంటూ ...సింహాచలాన్ని ఒక్క... నెట్టునెట్టి, ...పు చూడనైనా ...డకుండా ... ...యటకు ...ళ్ళి పోయాడు.

అప్పలకొండ సరాసరి ఓ కాబూలీ వాలా దగ్గరకు వెళ్ళాడు.

"నాకో రెండువేలు కావాలి!" అన్నాడు గంభీరంగా.

"క్యోంభాయ్?" అడిగాడు కాబూలీవాలా.

"...కు చెప్పొచ్చిన అవుసరం నేదు. వొడ్డీ తీసుకో. పాకను తాకట్టెట్టుకో. డబ్బిచెయ్!"

ఆ డబ్బు పెట్టి అప్పలకొండ తన పాకను రీమోడల్ చేయించాడు.

"మల్లి టీ స్టాల్" తీసేసి "జనతా టీ స్టాల్" అన్న బోర్డు పెట్టాడు. ఇద్దరు కుర్రాళ్ళనుకుడు ...కున్నాడు. ఓ షోకేస్ చేయించి అందులో ...రకాల స్వీట్స్ స్టాకు పెట్టాడు. పదార్థాల రేటు తగ్గించాడు క్వాలిటీ తగ్గించకుండా, క్వాంటిటీని మాత్రం కొద్దిగా తగ్గించాడు. జనం అడిగిన రికార్డుల్ని గ్రాం...ఫోనుమీద వేయడం మొదలుపెట్టాడు. జనతా టీ స్టాల్‌లో జనం ఇసక వేస్తే రాలనంతగా ...రవైనాలుగ్గంటలూ ...నబడుతోంది.

సింహాచలం దగ్గ...న్న కుర్రాడు ఒకరోజు సందేహంగా అడిగాడు సింహాచలాన్ని. మల్లి లేకుండా చూసి, "ఏందయ్యో, ...దగా ...గిల్నా మన ...డీకొట్టు...జ...రాడం...టేటి?"

"అప్పలకొండకి, ...డగాలి కాదురా, అసలు ... లే తీసేయాల, ...ప్పుడు గాని ...ఆడు దారైపోడు."

ఆ రాత్రి అందరూ నిద్రపోతున్న వేళ, సముద్రం హోరు ...డుతున్న వేళ,

చుక్కలు కాంతినృత్యం చేస్తున్న వేళ, గాలి బిగుసుకుపోయిన వేళ, అప్పలకొండ టీ స్టాల్ అగ్నికి ఆహుతై పోయింది. బయట పడుకున్న అప్పలకొండ కట్టుబట్టల్తో మాత్రం మిగిలాడు.

"ఏందిరా తమ్ముడూ, కాలా అన్యాయమై పోనాదే!" సింహాచలం ఓదారుస్తున్నాడు. బూడిదగా మారిన బడ్డీకొట్టు వేపే చూస్తున్నాడు అప్పలకొండ. మెళ్ళో నల్లపూసల తాడుతో, కళ్ళల్లో నీళ్ళతో, తనవేపే చూస్తూ నిలబడ్డ మల్లి వేపు చూశాడు అప్పలకొండ.

ఉన్నట్టుండి మల్లి అతనివేపు పరుగెత్తుకుని వచ్చింది. "నాను పాపిష్టిదాన్ని! నానే దీనికి కారణం! నన్ను, నన్ను చమించు మావా!" అంటూ ముందుకు రాబోయింది. అప్పలకొండ వెనక్కి తగ్గాడు. "మల్లీ!_ ఎందుకే అట్టా ఏడుత్తావ్? నువ్ కారణం ఏటి? తప్పుడు మాటలాడకు!! నువ్వూ కాదు, నీ మొగుడు సింహాచెలమూ కాదు. నానే కారణం దీనికి!! ఓ ఆడకూతుర్ని లేవదీసుకులగెత్తుకొచ్చిన్నాడే నా బతుక్కి నేను నిప్పెట్టేసుకున్నాను! ఆడకూతురికి కావాల్సింది వొంటిమీదకు బంగారంతప్ప మనసున్న మొగాడు కాదని తెలుసుకోలేకపోయిన్నాడే నా పేనుకు నిప్పెట్టేసుకున్నాను! జెంక్షన్‌లో వో బడ్డీకొట్టుండగా ఆ సంగతి కానుకోలేక, మరో కొట్టు పెడదామనుకున్న నాడే నా గుండెకు నిప్పెట్టేసుకున్నాను. పోన్లేవే!! నిప్పుకాలింది, బూడిదయ్యింది. కానీ ఈ బూడిదలో నిప్పుందికదా, అట్టాగే నాను సంపాయించిన నవ్వు, సంపాయించుకున్న డబ్బులు నన్నొగ్గేసినా, నా సేతులు ఇంకా సచ్చుపడనేదే! ఆటిలో బలం వుంది. ఆ బలమే బతికిత్తుంది!"

ఆ మాటలని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ వైపుగా నడుచుకుంటూ వెళ్ళిపోతున్న అప్పలకొండ వాళ్ళ కంటికి అజేయమైన వ్యక్తిగా కనిపిస్తున్నాడు. అతనివేపే చూస్తూ వాళ్ళిద్దరూ నిల్చుండిపోయారు.

పడమటవైపునుండి "అయ్యయ్యో!" అన్నట్టుగా గాలి వుండుండి వీస్తోంది. తూర్పుదిక్కునుండి ఏవిటీ అన్యాయం అన్నట్టుగా కోపంగా సూర్యుడు ఉదయిస్తున్నాడు. ఫస్టుబస్సు వచ్చి నిలబడి హారను మోగిస్తోంది.

"అప్పలకొండా, టీ ఇచ్చేయ్!" అంటున్నాడు అలవాటుగా కండక్టరు.

"అది గుడిసె తగలడిపోయింది కండెక్టరుబాబూ!" అంటూ బస్సు ఎక్కుతున్నారు రవికల్లేని అప్పలమ్మా, సోములమ్మా, సీతాలూ, నర్సింలూ చేపల గంపలు చేతపట్టుకుని.

"ఇదిగో సార్, బ్రూకాఫీ!" అన్నది వయారంగా మల్లి.

"అప్పలకొండ నేడు బాబూ, నానూ మా ఆడది మల్లి ఇత్తాం రేపట్నుంచి మీకాఫీ!" అన్నాడు సింహాచలం నియోన్‌లైట్ల వెలుగులో నిలబడి!!